# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 112 | వరంగల్ | శనివారం, 10 జనవరి 2026 | పేజీలు : 02





# కలెక్టరేట్‌లో సంక్రాంతి వేడుకలు

- అలరించిన ముగ్గులు, మహిళలు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలే ముఖ్య అంశాలు
- తిలకించిన కలెక్టర్, డీసీపీ

పాలకుర్తి వాణి, జనగామ: జిల్లాలో సంక్రాంతి సంబరాలు ముందుగానే మొదలయ్యాయి. శుక్రవారం కలెక్టరెట్ లో TNGO ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగవల్లుల కార్యక్రమం ఆకట్టుకుంది. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది వేసిన రంగవల్లులతో కలెక్టరెట్ సుందరంగా ముస్తాబు అయ్యింది. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ దంపతులు ప్రతీ ముగ్గుని తిలకించి.. సంబంధిత శాఖ వారు తీసుకున్న అంశాలను వివరిస్తూ వేసిన రంగవల్లు లను చూసి మురిసి పోయి ఉద్యోగులను అభినందించారు. DRDO, TGO సభ్యులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




# యువత క్రీడా ప్రతిభకు సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశం

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కొడకండ్ల జెడ్ పి ఎస్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ నీ, సర్పంచ్ దూలం మమత సతీష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులన ప్రతిభను వెలికి తీయడం కోసం సీఎం కప్ సరైన వేదిక అని ఈ అవకాశాన్ని గ్రామీణ స్థాయి, యువత సద్వినియోగం చేసుకోవాలని, ఈ క్రీడలు, శరీరక మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్ షన్న, AMC డైరెక్టర్ బత్తుల వెంకన్న, వార్డు మెంబర్లు, మార్గం వంశీకృష్ణ, అందే అరుణ్ కుమార్, గ్రామ కార్యదర్శి మహేష్ కుమార్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ ఆలేటి ఎల్లవ్వ తల్లి జాతర వేలం పాట

పాలకుర్తి వాణి, పాలకుర్తి : జనగామ జిల్లా పాలకుర్తి మండలం, బమ్మెర గ్రామంలో కొలువైన శ్రీ ఆలేటి ఎల్లవ్వ తల్లి ప్రతి సంవత్సరం కనుమ పండుగ రోజున జరిగే జాతర సందర్భంగా శనివారం బమ్మెర గ్రామ పంచాయతి ఆవరణలో కొబ్బరికాయలు అమ్ముకొనుటకు,వాహనాల పార్కింగ్ కోసం, దుకాణాలు పెట్టుకొనుటకు, స్పెషల్ దర్శనం టికెట్, అమ్మవారి ప్రసాదం కోసం వేలం పాట నిర్వహిస్తున్నట్టు బమ్మెర గ్రామ సర్పంచ్ జిట్టబోయిన రమ్యప్రశాంత్ తెలిపారు.





టీపీసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తో సమావేశమైన డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ ,పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్.




# సైన్స్ ఫెయిర్ లో మరోసారి మెరిసిన చిచ్చర పిడుగు

**రాష్ట్రస్థాయిలో కార్మెల్ విద్యార్థి వర్షిత్ కు తృతీయ బహుమతి**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** కార్మెల్ కాన్వెంట్ విద్యాలయానికి చెందిన విద్యార్థులు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. ఈనెల 7, 8, 9న కామారెడ్డి జిల్లా నర్సంపల్లి విద్యానికేతన్ హై స్కూల్ లో రాష్ట్రస్థాయి ఇన్స్పైర్, సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ పాలకుర్తి కి చెందిన ఎల్ వర్షిత్ ఉత్తమ ప్రతిభ చూపాడు. ఏకంగా రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి ని కైవసం చేసుకున్నాడు. రాష్ట్రస్థాయిలో పాఠశాలకు గుర్తింపు తెచ్చినందుకు ప్రిన్సిపల్ సిస్టర్ లిస్బెత్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థితో పాటు గైడ్ టీచర్లు వంశీకృష్ణ, భవాని ఆమె అభినందించారు.



# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో శుక్రవారం వివిధ పాఠశాలల విద్యార్థుల ర్యాలీతో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమాన్ని జనగామ ఆర్టీఏ జి వి ఎస్ గౌడ్ ప్రారంభించి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు గురించి వారికి అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం ,ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన కలిగే సమస్యలను విద్యార్థులందరూ కూడా పాఠశాలకు వస్తున్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని 18 సంవత్సరాలు నిండని వారు ద్విచక్ర వాహనాలు నడపరాదని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులకు వాహన, రోడ్డు భద్రతల గురించి తెలుపాలని సూచించారు, మండల విద్యాశాఖ అధికారి పోతుంటే నరసయ్య విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకి రామ్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ దూలం పవన్ కుమార్, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ వేముల నాగరాజు, పాలకుర్తి సర్పంచ్ విజయ నాగన్న గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకుర్తి ఉపాధ్యాయులు, కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు, ప్రగతి విద్యా నిలయం,సిద్ధార్థ విద్యాలయం, సుధా టెక్నో స్కూల్, కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ పాఠశాలల కరస్పాండెంట్లు,విద్యార్థిని విద్యార్థులు, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు,గ్రామ పౌరులు, వివిధ సేవా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**పాలకుర్తి వాణి, నర్మెట :** జనగాం జిల్లా నర్మెట మండలం హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు.విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి రంగవల్లులు పోటీలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దూసరి కీర్తన ఉపాధ్యాయులు తుమ్మ ఆరోగ్యమ్మ, పీ విద్యావతి అంగన్వాడీ టీచర్లు మమత,సంధ్య ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెద్దవంగరలో సంత ప్రారంభం

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** గ్రామాల మధ్య సత్సంబంధాలు మెరుగు పడేందుకు సంతలు ఎంతో దోహదం చేస్తాయని సర్పంచి ముద్దసాని పారిజాత సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక వెంచర్ సమీపంలో కొత్తగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కూరగాయల సంత(అంగడి)ని ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. కూరగాయలు, ధాన్యాలు, పండ్లు, నిత్యవసర సరుకులకు వేదికగా ఈ సంత ఉపయోగపడనుందని తెలిపారు. ఉప సర్పంచ్ అన్నపురం వినోద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దసాని సురేష్, గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.






# ఉజ్వలతో.. బాలికల భవితకు భరోసా

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి పోష్ చట్టం ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం 2013(నివారణ, నిషేధం, పరిష్కారం ) మీద మహిళా ఉద్యోగులకు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కాన్ఫరెన్స్ హల్ లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, ఇంచార్జ్ DWO కోదండరాములు, DRDO, వివిధ శాఖలకి చెందిన మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.




# పాఠశాలలోని సదుపాయలకు కృషి చేస్తా

## సర్పంచ్ జిట్టబోయిన రమ్య

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో గెలుపొంది, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జిట్టబోయిన రమ్య కి ఉపసర్పంచ్ సురేష్ కి జడ్పిహెచ్ఎస్ బొమ్మెర పాఠశాల బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి సర్పంచ్ రమ్య మాట్లాడుతూ పాఠశాలలోని సదుపాయాలు వసతులు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, రాపాక సత్యనారాయణ , ఉపాధ్యాయ బృందం రామ్మోహన్ రావు, వెంకటేశ్వర్లు, నరసింహ స్వామి, యాకూబ్ పాషా, స్వామి ,లావణ్య కుమారి, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిరసన

పాలకుర్తి వాణి, పాలకుర్తి : సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, జాతీయ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. పాఠశాలల విలీనం, మూసివేతను వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ (AIJACTO) ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసి) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకుర్తిలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలోనల్ల బ్యాడ్జ్ లు ధరించి ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు ఎండి షరీఫ్, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిదురాల శ్రీనివాస్, దేవగిరి సూర్యప్రకాష్, టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పి వెంకట నరసయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శోభారాణి, ఓరుగంటి రమేష్, గుగులోతు బలరాం, కే సోమయ్య, రామకృష్ణ ,నరసింహమూర్తి, మరియా జతుర్త ,శోభారాణి, జయశ్రీ ,సుమత , మెహరున్నిసాబేగం, స్వామి ,ఎం శ్రీనివాస్ ,ఎన్ శ్రీనివాస్ , రాజశేఖర్, స్రవంతి పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

## సర్పంచ్ కమ్మగాని విజయ



పాలకుర్తి వాణి, పాలకుర్తి : పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలను మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న సందర్శించినారు.విద్యార్థినిలతో కలిసి భోజనం చేసి, భోజనంలో నాణ్యతపెంచాలని ,అదేవిధంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వివిధ రకాల కూరగాయలతో భోజనాన్ని అందిస్తుందని, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండే విధంగా వంట మనుషులు ,అదే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా బాధ్యతగా ఉండలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాదపాక కిరణ్, వార్డు సభ్యులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, కమ్మగాని వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఉపాధ్యాయులు మల్లికార్జున రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341